# పర్ణశాలల పండుగ

# (గుడారాల పండుగ)

*లేవీయకాండము 23:22-43*

యెహోషువ ఇశ్రాయేలీయులను కొంత వరకు మాత్రమే విశ్రాంతి లోనికి నడిపించాడు, కానీ ఇజ్రాలేలీయులు శత్రువుతో సంబంధ బాంధవ్యాలు కుదుర్చుకొన్నారు!

- *న్యాయాధిపతులు 3:5-7*

*5* కాబట్టి ఇశ్రాయేలీయులు, కనానీయులు హిత్తీయులు అమోరీయులు
*6* పెరిజ్జీ యులు హివ్వీయులు ఎబూసీయులను జనులమధ్య నివసించుచు వారి కుమార్తె లను పెండ్లిచేసికొనుచు, వారి కుమారులకు తమ కుమార్తెల నిచ్చుచు, వారి దేవతలను పూజించుచు వచ్చిరి
*7* అట్లు ఇశ్రాయేలీయులు యెహోవా సన్నిధిని దోషులై, తమ దేవుడైన యెహోవాను మరచి బయలుదేవతలను దేవతా స్తంభములను పూజించిరి.

మన జీవితంలో తప్పుడు సంబంధ బాంధవ్యాలు విద్వంసర పరిమాణాలకు దారితీస్తుంది.

- *కీర్తనలు 1:1-2*

*1* దుష్టుల ఆలోచనచొప్పున నడువకపాపుల మార్గమున నిలువక అపహాసకులు కూర్చుండు చోటను కూర్చుండక,
*2* యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందించుచుదివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు.

చివరకు దావీదు " దేవుని హృదయానుసారుడు" పట్టువిడవక సీయోను పురపును స్వాధీన పరచుకొనెను,

- *2 సమూయేలు 5:6-7*

*6* యెబూసీయులు దేశములో నివాసులై యుండగా రాజును అతని పక్షమువారును యెరూషలేమునకు వచ్చిరి.

7 యెబూసీయులు దావీదు లోపలికి రాలేడని తలంచి నీవు వచ్చిన యెడల ఇచ్చటి గ్రుడ్డి వారును కుంటివారును నిన్ను తోలివేతురని దావీదునకు వర్తమానము పంపియుండిరి అయినను దావీదు పురమన బడిన, సీయోను కోటను దావీదు స్వాధీన పరచుకొనెను.

ఈ సీయోను పురము చివరకు దేవుని నివాస స్థలముగా మారెను - దేవుని మందసము నిలచిన స్థలము

"సీయోను కొండ సీయోను పురములో ఒక భాగము"

పర్ణశాలల పండుగను మరికొన్ని పేర్లతో పిలవటం జరిగింది, పండుగను ఆచరించిన సమయమున జరిగిన పరిణామములను బట్టి ఈ పండుగ.

1. విశ్రాంతి పండుగ

పండుగలలో ఏడవడి మరియు చివరిది - దేవుడు ఏడవ దినమున విశ్రాంతి తిసుకున్నాడు

- ఈ పండుగ సమయంలో యెహోషువ ఇశ్రాయేలీయులను విశ్రాంతిలోనికి నడిపించెను.

2. మహిమ పండుగ

ఈ పండుగ సమయములో సొలొమోను మందిరమును ప్రతిష్టించెను ఆ సమయములో మందిరము దేవుని మహిమతో నిండెను.

3 . పునరుద్ధరణ పండుగ

ఈ పండుగను ఇశ్రాయేలీయులు పునరుద్దర తర్వాత ఆచరించారు.

- నెహెమ్య 52 దినములలో గోడ కటించిన తర్వాత - నెహెమ్య 8

4. ఉల్లాసపు పండుగ

ఈ పండుగ సమయంలో యేసయ్య యిచ్చిన పిలుపు , యోహాను సువార్త 7: 37-38 "వాని కడుపులోనుండి జీవ జలనదులు పారునని బిగ్గరగా చెప్పెను."

- క్రీస్తు సంఘము ఆత్మీయ సీయోనుకు చేరుట ద్వారా ఈ పర్ణశాలల పండుగ సంపూర్ణ మగును.

హెబ్రీయులకు 12:22 -25

22 ఇప్పుడైతే సీయోననను కొండకును జీవముగల దేవుని పట్టణమునకు, అనగా పరలోకపు
యెరూషలేమునకును, వేవేలకొలది దేవదూతలయొద్దకును,

23 పరలోకమందు వ్రాయబడియున్న జ్యేష్ఠుల సంఘమునకును, వారి మహోత్సవమునకును, అందరి న్యాయాధి
పతియైన దేవుని యొద్దకును, సంపూర్ణసిద్ధి పొందిన నీతి మంతుల  ఆత్మల యొద్దకును,

24 క్రొత్తనిబంధనకు మధ్య వర్తియైన యేసునొద్దకును హేబెలుకంటె మరి శ్రేష్ఠముగ పలుకు ప్రోక్షణ
రక్తమునకును మీరు వచ్చియున్నారు.

- సంఘము అనుభవపూర్వకముగా ఆత్మీయ సీయోనును చేరవలసియున్నది.
- సీయోను పర్వతం మన ఆత్మీయ గమ్యము
- సీయోను యొక్క ఆత్మీయ అర్థము " చిరిగిన తెర"  లేక నూతన నిబంధన.

1. “సీయోను కొండను ఎక్కిన వారు దేవుని మహిమను క్రిందకు తెచ్చిరి"

2. అపొస్తులకార్యములు లోని మేడగది  సీయోనుపై వున్నది,

ఆ గది పైకి ఎక్కినవారే దేవుని శక్తిని,మహిమను క్రిందకు తెచ్చారు సంఘమును దేవుని శక్తితో నడిపారు

- దేవుని మందసము యొక్క చివరి గమ్యము సొలొమోను కట్టిన మందిరము మందసమును పర్ణశాలల పండుగ సమయంలో మందిరములోనికి తెచ్చిరి.

- సొలొమోను మందిరము క్రీస్తు సంఘమునకు ప్రతిరూపము ఇది కట్టబడినది కానీ మహిమతో నింపబడవలసి వున్నది.

ఎఫెసీయులకు 5:27

"నిర్దోష మైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తనయెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదకస్నానముచేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికొరకు తన్ను తాను అప్పగించుకొనెను."

- అంత్యదినములలో సంఘము సంపూర్ణతలోనికి రావలసి యున్నది - యేసు క్రీస్తు చెప్పిన రీతిగా "నా సంఘమును కట్టుదును" - అనగా ఆయన సంఘము సంపూర్ణత లోనికి రావలసి యున్నది.

క్రీస్తు యొక్క కోరిక : ఆయన బిడ్డలను మహిమ పరచుట, అనేక మంది కుమారులను మహిమలోనికి నడిపించుట.

హెబ్రీయులకు *2:10*

*10* ఎవని నిమిత్తము సమస్తమును ఉన్నవో, యెవనివలన సమస్తమును కలుగు చున్నవో, ఆయన అనేకులైన కుమారులను  మహిమకు తెచ్చుచుండగా వారి రక్షణకర్తను శ్రమలద్వారా సంపూ ర్ణునిగా చేయుట ఆయనకు తగును.

- మహిమ ఆలయ మునకు వెలుపటి ఆవరణములో లేదు
- పరిశుద్ధ స్థలములో గొప్పరీతిలో మహిమ ఉన్నపటికీ
- దేవుని మహిమ అతిపరిశుద్ధ స్థలములో వున్నది

క్రీస్తు తన సిలువ మరణం ద్వారా మనకు లోనికి మార్గము చూపించెను.

*Hebrews 10:19*

*19* సహోదరులారా, యేసు మనకొరకు ప్రతిష్ఠించిన మార్గమున, అనగా నూతనమైనదియు, జీవముగలదియు, ఆయన శరీరము అను తెరద్వారా యేర్పరచబడినదియునైన మార్గమున,

*20* ఆయన రక్తమువలన పరిశుద్ధస్థలమునందు ప్రవే శించుటకు మనకు ధైర్యము కలిగియున్నది గనుకను,

*21* దేవుని యింటిపైన మనకు గొప్ప యాజకుడున్నాడు గనుకను,

*22* మనస్సాక్షికి కల్మషము తోచకుండునట్లు ప్రోక్షింపబడిన హృదయములు గలవారమును, నిర్మలమైన ఉదకముతో స్నానముచేసిన శరీరములు గలవారమునై యుండి, విశ్వాసవిషయములో సంపూర్ణ నిశ్చయత కలిగి, యథార్థమైన హృదయముతో మనము దేవుని సన్ని ధానమునకు చేరుదము.

ఈ సీయోను పర్వతాన్ని చేరుటకు కొన్ని అర్హతలు వున్నాయి ( యోహాను 14:15 మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు. ఇవి ప్రతి ఒక్క ఆజ్ఞ  మరియు 10 ఆజ్ఞలు)

కీర్తనలు 15 -  అర్హతలు (హృదయములో జరగబడే కార్యములు)

- యథార్థమైన ప్రవర్తన కలిగినవాడు

- నీతి ననుసరించు వాడు

- హృదయపూర్వకముగా నిజము పలుకువాడు

- నాలుకతో కొండెములాడడు

- తన పొరుగువానికి కీడు చెయ్యడు

- తన పొరుగువానిమీద నింద మోపడు

- అతని దృష్టికి నీచుడు అసహ్యుడు

- అతడు యెహోవాయందు భయభక్తులు గలవారినిసన్మానించును

- -  అతడు ప్రమాణము చేయగా నష్టము కలిగినను మాట తప్పడు.

- తన ద్రవ్యము వడ్డికియ్యడు

- నిరపరాధిని చెరుపుటకై లంచము పుచ్చుకొనడు

కీర్తనలు 24 - సీయోను పర్వతాన్ని చేరుటకు అర్హతలు -2

కీర్తనలు 24:3 -6

3. యెహోవా పర్వతమునకు ఎక్కదగినవాడెవడు? ఆయన పరిశుద్ధ స్థలములో నిలువదగినవాడెవడు?

4. a. వ్యర్థమైనదానియందు మనస్సు పెట్టకయు

b. కపటముగా ప్రమాణము చేయకయు

c. నిర్దోషమైన చేతులును

d. శుద్ధమైన హృదయమును కలిగి యుండువాడే.

*5 వాడు యెహోవావలన ఆశీర్వాదము నొందును తన రక్షకుడైన దేవునివలన నీతిమత్వము నొందును.*

*6 ఆయన నాశ్రయించువారు యాకోబు దేవా, నీ సన్నిధిని వెదకువారు అట్టివారే. (సెలా.)*